www.siridaily.com

తెలుగు దినపత్రిక

# సిరి

...People Voice

గురువారం, డిసెంబర్ 12, 2024 | సంపుటి-1 సంచిక-1 పేజీలు - 4


# ప్రజా సమస్యలే ఎజెండాగా సిరి తెలుగు పత్రిక

## లాంఛనంగా ప్రారభించిన చైర్మన్ జయశ్రీ





సిరి డిజిటల్ తెలుగు దినపత్రికను సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో బుధవారం నాడు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిరి మీడియా హౌజ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బాదె జయశ్రీ శివశంకర్‌రావు దంపతులు ముందుగా కార్యాలయంలో లక్ష్మీగణపతి పూజ నిర్వహించారు. అనంతరం చైర్మన్ ఛాంబర్, న్యూస్ డెస్క్‌తో పాటు సిరి టీవీ స్టూడియో, విజిటర్స్ గదిని ప్రారంభించారు. న్యూస్ డెస్కులో కంప్యూటర్లను స్విచ్ ఆన్ చేసి విధులను ప్రారంభించారు.

2



## సంపాదకీయం

## తొలిమాట

పాఠక మహాశయులకు శుభాభివందనా లు.. పత్రికా రంగంలో వినూత్న మార్పులు చోటు చేసుకున్న తరుణంలో ఎన్నో రకాల విభిన్న పత్రికలు పాఠకుల ముందుకు వస్తూనే ఉన్నాయి. దశాబ్దం క్రితం తెలుగు దినపత్రికలు కొంత ఆర్థిక వెసలుబాటుతో నెట్టుకొచ్చినప్పటికీ మారిన, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో అందరూ స్మార్ట్ విని యోగంపై ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యం లోనే పత్రికా రంగంలో డిజిటలైజేషన్ వినియోగం చాలా పెరిగిపోయింది. కరోనా సమయం లో పత్రికల పరిస్థితి దారుణంగా మారిన విషయం తెలిసిందే. ఆ తర్వాత పెద్ద పత్రికలు సైతం ఆర్థిక సమస్యలను తట్టుకోవడ ానికి చాలా ఇబ్బందులు పడ్డాయి. దీంతో స్మార్ట్ ఎడిషన్, డిజిటల్ ఎడిషన్ల పేరుతో ఎప్పటికప్పుడు సమాచారా న్నిపాఠ కులకు అందిం చే విధంగా చేస్తున్నా యి. ప్రస్తుతం అంతా డిజిటల్ మయంగా మారడంతో మేము ఒక అడుగు ముందుకు వేసి సిరి మీడియా యాజమాన్యం సిరి దిన పత్రికను మీ ముందుకు తీసుకువ చ్చాం. ప్రస్తుతం ఉన్న డిజిటల్ పత్రికలు తెలంగాణలోని ప్రధాన రాజకీయ, సామాజిక వార్తలను పంచుతూ జిల్లా స్థాయిలో ఉండే సామాన్యుడి సాదకబాధ కాలను వెలుగులోకి తేవడం లేదనేది మా భావన. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఉమ్మడి మెదక్ జిల్లాను ప్రాధాన్యతా అంశంగా మంచి కథనాలతో జిల్లాలో నెలకొన్నసామాన్యుడి సమ స్యలను వెలుగులోకి తేవడమే మా ప్రధాన ఎజెండా. సిరి డిజిటల్ పత్రికలో ఉమ్మడి జిల్లాలోని వార్తల ను, రాజకీయ విశ్లేషణలు, వివిధ రంగాలకు చెందిన వారి కథనాలు, ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పాఠకులకు అందించడానికి మీ ముందుకు వచ్చాం. ప్రజలు ఎదుర్కొంటున్న ఏ సమస్యనైనా, అక్రమాలు, ఆక్రమణలు, అన్యా యాలపై ఎంతటివారినైనా సిరి పత్రికలో మా కలం వీరులు వెలుగులోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ రోజు నుండి ప్రతిరోజు మా పత్రిక పాఠకులకు అందుబాటులో ఉంటుంది. పాఠక దేవుళ్లు ఆదరాభిమానాలు, ఆశీస్సులు అం దిం చి మమ్మల్ని ముందుకు నడి పించాలని కోరుకుంటూ...

# వరికొయ్యలు.. కాలిస్తే ముప్పే..



- దెబ్బతింటున్న భూసారం
- వ్యవసాయ రంగంలో వస్తున్న పెను మార్పులు
- నిస్సారంగా మారుతున్న భూములు
- అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం

2

ఏటేటా వరి కొయ్యల దహనం.. దెబ్బతింటున్న సారవంతమైన భూములు.. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు, భూములను నిస్సారంగా మారుస్తున్నాయి. భూములు సహజత్వాన్ని కోల్పోతున్నాయి. ఆధునికమైన కొన్ని పద్ధతులు, యంత్రాల వల్ల వ్యవసాయ భూములు పనికిరాకుండా అవుతున్నాయి. ఆధునికమైన కొన్ని పద్ధతులు యంత్రాల వల్ల వ్యవసాయ రంగానికి పనికి రాకుండా అవుతున్నాయి. పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తున్నాయి. నెల రోజుల క్రితం సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో లింకల రాజయ్య వరికోయ్యలను కాల్చుతూ పొగకు తట్టుకోలేక మంటల్లో ఊపిరాడక ప్రాణాలు విడిచిన సంగతి విధితమే. ఇలా ఎంతోమంది రైతులు మంటల్లో చిక్కుకొని దట్టమైన పొగలో మృత్యువాత పడ్డ సంఘటనలు ఉన్నాయి. వరికొయ్యలు కాలిస్తే కలిగే అనర్థాలపై సిరి న్యూస్ ప్రత్యేక కథనం..

- సంగారెడ్డి ప్రతినిధి (సిరిన్యూస్)






## ఇందిరమ్మ ఇళ్లసర్వేను పూర్తి చేయాలి

4

- కలెక్టర్లకు మంత్రి పొంగులేటి, సీఎస్ శాంతికుమారి దిశానిర్దేశం
- గ్రూప్-2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష

## సినీ నటుడు మోహన్ బాబును అరెస్టు చేయాలి

- జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి
- ఉమ్మడి జిల్లాలో జర్నలిస్టుల తీవ్ర నిరసన, ధర్నాలు

3

## పెండింగ్ పనులు పూర్తి చేయండి

జలమండలి సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్

4



## తెలంగాణ ద్రోహి రేవంత్‌రెడ్డి

- దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా సీఎం వైఖరి
- తెలంగాణకు అడ్డుపడ్డది కాంగ్రెస్ పార్టీనే
- కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేదే కాదు
- పోరాటం చేస్తేనే సోనియా తెలంగాణ ఇచ్చింది
- అన్ని పథకాలు బంద్ పెట్టిన ఘనత మీది కాదా ?
- మాజీ మంత్రి హరీష్‌రావు

4



## మాజీ ఎమ్మెల్సీని పరామర్శించినమాజీ మంత్రి హరీశ్ రావు

**సంగారెడ్డి, డిసెంబర్ 11(సిరి న్యూస్)** కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ఎమ్మెల్సీ, టీఎస్పీఎస్సీ మాజీ సభ్యులు ఆర్. సత్యనారాయణను సంగారెడ్డి పట్టణంలోని ఆయన నివాసానికి వెళ్లి మాజీ మంత్రి హరీశ్ రావు, స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ యోగక్షేమాల గురించి, అందిస్తున్న చికిత్స గురించి వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. సత్యనారాయణ , అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని హరీశ్ రావు ఆకాంక్షించారు.



## నిబంధనలు పాటించకుంటే చర్యలు

### కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్

**కొల్చారం, డిసెంబర్ 11 (సిరిన్యూస్ )**: కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామ శివారులో, ఏడుపాయలకు వెళ్లి దారి ఇరువైపులా ఉన్న రెస్ట్ రూమ్స్. అద్దె గదుల విషయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని యజమానులకు బుధవారం కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ కౌన్సిలింగ్ ఇచ్చారు. నిబంధనలతో పాటు ఎవరిపైనా అనుమానం వస్తే డయల్ 100. ఫోన్ చేసి తెలపాలని కోరారు. ఏదైనా చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు.

### సిరి తెలుగు దినపత్రిక కార్యాలయ ప్రారంభ దృశ్యమాలిక..








## ప్రజా సమస్యలే ఎజెండాగా సిరి తెలుగు పత్రిక

### లాంఛనంగా ప్రారభించిన చైర్మన్ జయశ్రీ

**సంగారెడ్డి, (సిరిన్యూస్) :** సిరి డిజిటల్ తెలుగు దినప త్రికను సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో బుధవారం నాడు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిరి మీడియా హౌజ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బాదె జయశ్రీ శివశంకర్‌రావు దంపతులు ముందుగా కార్యాలయంలో లక్ష్మీగణపతి పూజ నిర్వహించారు. అనంతరం చైర్మన్ ఛాంబర్, న్యూస్ డెస్క్‌తో పాటు సిరి టీవీ స్టూడియో, విజిటర్స్ గదిని ప్రారంభించారు. న్యూస్ డెస్కులో కంప్యూటర్లను స్విచ్ ఆన్ చేసి విధులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ జయశ్రీ మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా వార్తలే ఎజెండాగా అన్ని హంగులతో సిరి తెలుగు దినపత్రికను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతిరోజు ప్రత్యేక ఎడిషన్లతో పాటు డిజిటల్ పేజీలను అందించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో నెలకొన్న సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకువచ్చి అందుకు పరిష్కారాన్ని అందించడమే మా పత్రిక ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కేవలం ఉమ్మడి జిల్లా వార్తలనే పరిగణలోకి తీసుకొని దినపత్రికను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ పత్రికల, ఛానళ్ళ జర్నలిస్టులు చంద్రశేఖర్‌రావు, రాజేందర్, యోగానందరెడ్డి, పరశురాం, నాయికోటి సుభాష్ సిరి పత్రిక జర్నలిస్టులు పాల్గొన్నారు.



# వరికొయ్యలు కాలిస్తే ముప్పే

### నిస్సారంగా మారుతున్న భూములు

### దెబ్బతింటున్న భూసారం

**సంగారెడ్డి ప్రతినిధి (సిరిన్యూస్):** వరికొయ్యలు కాల్చడం అల్ల భూసారం దెబ్బతింటుతుందని నిపుణులు సూచిస్తున్నారు. రైతులకు అవగాహన కల్పించాల్సిన వ్యవసాయ అధికారులు కొంతమంది మాత్రమే ఇటువంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో ఈ ప్రక్రియ సజావుగా సాగడం లేదని ఆరోపణలు ఉన్నాయి. రైతులకు అవగాహన కల్పించ వలసిన బాధ్యత వ్యవసాయ అధికారుల పై ఉన్నప్పటికీ అంతంత మాత్రంగానే పట్టించుకోవడం వల్ల భవిష్యత్తులో వ్యవసాయ భూములు సహజత్వం కోల్పోయి మూల్యం చెల్లించాల్సి వస్తుందని వ్యవసాయ నిపుణు లు పేర్కొంటున్నారు. ముఖ్యంగా మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట ప్రాంతాల్లో ప్రతి ఏటా వరి నాటు వేయడం కోతలు కోయడం ఖరీఫ్ సీజన్లో పంటలు తీయడం వరి ధాన్యాన్ని రైతు కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. చేతికొచ్చిన పంటలను వరి కోత మిషన్లు పెట్టడం వరి మొదలు భాగంలో 30 సెంటీమీటర్ల ఎత్తుతో మిషన్ కోయటం దీంతో పాటు గడ్డి అక్కడే పడిపోతుంది.తర్వాత మిగతా భాగం కొయ్యలుగా మిగిలిపోతున్నాయి. గడ్డిని కట్టే ప్రక్రియ ఇప్పుడిప్పుడే జిల్లాల్లో మొదలైంది. ఎకరానికి సగం ఇదే విధంగా పొలంలో మిగిలి ఉండడంతో గడ్డికొయ్యలను రైతులు తగలబెట్టడం వల్ల భూమిలో ఉన్న మిత్ర జీవులు నశిస్తున్నాయి. ఇటువంటి ప్రక్రియల వల్ల భూసారం తగ్గటం నేల పొరల్లో తేమ శాతం ఆవిరై దిగుబడులపై ప్రభావం పడుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. వరిని కోసినా వెంటనే నేలలో మిగిలిన తేమను ఉపయోగించుకొని దున్నటం వల్ల కొయ్యలు మట్టిలో కలిసి కుళ్లే ప్రక్రియ ప్రారంభమై భూమి సహజత్వంతో ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.కానీ జిల్లాలోని వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవత్మకమైన మార్పుల వల్ల సహజ సిద్ధమైన వ్యవసాయం దెబ్బతింటుంది. ఒక్క మెదక్ జిల్లాలో రెండు లక్షల 60 వేల ఎకరాలను చెరువుల కింద కాలువల కింద ఘణపురం ప్రాజెక్ట్ ఆనకట్ట కింద ప్రతి ఏటా ఖరీఫ్ యాసంగి వరినాట్ల సీజన్లో పంటలు పండిస్తున్నారు. ఘణపురం ప్రాజెక్టు కింద అటు ఫతేనగర్ ఇటు మహబూబ్నగర్ కాలువల ద్వారా పంటలను రైతులు పండిస్తున్నారు. సింగూరు ప్రాజెక్టు కింద సుమారు 40, 000 ఎకరాల తో పాటు చెరువులు కుంటల కింద వరి నాట్లను వేస్తున్నారు.మరోవైపు ఖరీఫ్ సీజన్లో వరినాట్లకు నల్లవాగు ప్రాజెక్టు కింద రైతులు వేయలేకపోయారు. నల్లవాగు ప్రాజెక్టు కింద ఖరీఫ్ సీజన్లో నాట్లు వేయలేకపోయినా . యాసంగి పంటకు రైతులు సిద్ధమవుతున్నారు. యాసాంగి తర్వాత ఇక్కడ కూడా వరి కోత మిషన్ ద్వారా వరి కోసే ప్రక్రియను అనుసరిస్తారు. మొత్తం మీద జిల్లాలో ఇటువంటి అంశాలపై వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ రంగ నిపుణులు పేర్కొంటున్నారు.







# సినీ నటుడు మోహన్ బాబును అరెస్టు చేయాలి

- జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి
- ఉమ్మడి జిల్లాలో జర్నలిస్టుల తీవ్ర నిరసన, ధర్నాలు

**సంగారెడ్డి, డిసెంబర్ 11(సిరిన్యూస్)ః** హైదరాబాదులో జర్నలిస్టులపై దాడికి పాల్పడ్డ సినీ నటుడు మోహన్ బాబు అతని అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి డిమాండ్ చేశారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద బుధవారం పెద్ద ఎత్తున జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసన తెలిపారు. తమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైజల్ అహ్మద్ పిలుపుమేరకు ఆందోళన చేపట్టామని జిల్లా అధ్యక్షుడు యాదగిరి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్,

ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు మమ్మద్ సిద్దిక్, సీనియర్ నాయకులు పానుగంటి కృష్ణ, బాల ప్రసాద్ యోగానంద రెడ్డి ,రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, మతిన్ ,డేవిడ్, దండు ప్రభు,నాగరాజు గౌడ్, సునీల్, శ్రీరామ్ శేఖర్, శ్రీనివాస్ , పుట్నాల లక్ష్మణ్, ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఆరిఫ్, సంతోష్ హరి,శివ , కృష్ణ, పవన్ యూసుఫ్, ఆమేర్ పాల్గొన్నారు. అనంతరం డిఆర్ఓకు వినతి పత్రం సమర్పించారు.



## మెదక్ జిల్లాలో..

మెదక్ జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజే (ఐజెయూ) జిల్లా అధ్యక్షులు ఎ.శంకర్ దయాళ్ చారి ఆధ్వర్యంలో జర్నలిస్టులు నిరసన తెలిపారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ నగేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. సంతోష్ కుమార్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు నాగరాజు, ఐజెయూ మాజీ సభ్యులు ఫరూక్ హుస్సేన్, నాయకులు మురళీధర్ గుప్తా, శ్రీధర్, శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, అల్లాడి శేఖర్, శ్రీనివాస్, ఆంజనేయులు, కృష్ణమూర్తి, హమీద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సిద్ది పేట జిల్లాలో..

సిద్దిపేట జిల్లా టీయుడబ్ల్యూజే-ఇజేయూ అధ్యక్షులు రంగాచారి ఆధ్వర్యంలో జర్నలిస్టులపై మోహన్ బాబు చేసిన దాడిని నిరసిస్తూ సిద్దిపేటలో ప్రెస్ క్లబ్ నుంచి పాత బస్టాండ్ వరకు జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్, జిల్లా నేతలు ఫయాజ్ ఆకుల పాండు, నాయిని సంజీవరెడ్డి, చిటుకుల మైసారెడ్డి, రమణారావు, పాతర్ల వెంకటేశం, రంగధాం పల్లి శ్రీనివాస్ గౌడ్, రఘునందస్వామి, మజ్జు, దాస శ్రీనివాస్, సాజిద్, సుజిత్ రెడ్డి , రాజు, ఐత శ్రీనివాస్, గందే నాగరాజు, రాజబాబు, శివతేజ, మహేష్, జనార్దన్, ఇంద్ర శేఖర్, సాయి , మురళీ పాల్గొన్నారు.

## పటాన్ చెరులో..

జర్నలిస్టులపై మోహన్‌బాబు దాడిని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి పటాన్ చెరు జాతీయ రహదారిపై, అంబేద్కర్ విగ్రహం వద్ద జర్నలిస్టులు బైటాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం జర్నలిస్టులు ర్యాలీగా వెళ్లి పటాన్ చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సులేమాన్, రాఘవరెడ్డి, అశ్వక్, అబ్దుల్ బాసిత్, సుదర్శన్ రెడ్డి, రాజ్ కిషోర్ బాబు, కాశీపతి, శ్రీనాథ్, రమేష్, శ్రీనివాస్, రాజు, బసవేశ్వర్, మజీద్, నరసింహ, రఘురామిరెడ్డి, పవన్, నారాయణ, సురేందర్, బాలు, అజయ్, సత్యం, విజయ్, వివేక్ పాల్గొన్నారు.

## ఆందోల్‌లో..

సినీ నటుడు మోహన్ బాబు హీరోలా కాదు విలన్ గా మారి మీడియా గొంతు నొక్కాలనే దురుద్దేశంతో మీడియా ప్రతినిధులపై చేసిన భౌతిక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆందోల్ మాజీ ఎమ్మెల్యే, టీయూడబ్ల్యూజే హెచ్ (143) మాజీ రాష్ట్ర కార్యదర్శి చంటి క్రాంతి కిరణ్ బుధవారం నాడు ఆయన తన స్వగృహంలో మాట్లాడుతూ తెలిపారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచే మీడియా గొంతు నొక్కాలని దుర్బుద్ధి మోహన్ బాబుకు కలగడం సిగ్గుచేటు అన్నారు.

## నారాయణఖేడ్ లో..

జర్నలిస్టులపై దాడికి నిరసనగా నారాయణఖేడ్ పట్టణంలో జర్నలిస్ట్ జేఏసీ తరపున నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మోహన్ బాబు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## జర్నలిస్టు పై మోహన్ బాబు దాడిని ఖండిస్తున్నాం

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ నవరత్నాలయం అయ్యప్ప ఆలయం వద్ద మణికంఠ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా మణికంఠ ఉత్సవ కమిటీ అధ్యక్షులు సాహితీ రాము గురు స్వామి మాట్లాడుతూ అయ్యప్ప మాల లో ఉన్న టీవీ 9 జర్నలిస్ట్ రంజిత్ పై దాడి చేసిన మోహన్ బాబును పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పవిత్రమైన అయ్యప్ప మాల లో ఉన్నటువంటి రంజిత్ స్వామి పై దాడిని ఖండిస్తున్నామని వెంటనే మోహన్ బాబు క్షమాపణ చెప్పకపోతే అయ్యప్ప స్వాములు అందరం కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో గురు స్వాములు ,సత్యనారాయణ , విశ్వనాథ, హరికిషన్, ధనరాజ్, మరియు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



# పక్కాగా సర్వే నిర్వహించాలి

## కలెక్టర్ మను చౌదరి

**సిద్ధిపేట, డిసెంబర్ 11(సిరిన్యూస్)** అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలను అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా, పకడ్బందీగా సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఇందిరమ్మ కమిటి సిబ్బందిని ఆదేశించారు. బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని 3వ వార్డు, జిల్లా కేంద్రంలోని 10వ వార్డు లో జరుగుతున్న ఇంది రమ్మ ఇళ్ల సర్వేను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అర్హులైన వారికే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ఇది వరకు నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల కొరకు అర్హులైన లబ్దిదారుల వివరాలను సర్వేయర్లు మొబైల్ యాప్ నమోదు చేసే తీరును పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా వివరాల నమోదు జరగాలని. ఇంటి స్థలం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లు పరిశీలించుకుని అవి సరైనవని ధృవీకరించుకున్న తరువాతే యాప్ లో నమోదు చేయాలని అన్నారు. అలాగే ఇదివరకు ప్రభుత్వంచే లబ్దిచేకురిన వారు అనర్హులుగా, తప్పనిసరిగా ఇంటి స్థలం వద్దనే జియో టాగింగ్ చెస్తేనే యాప్ వారి వివరాలను తీసుకుంటుందని సూచించారు. గ్రామాల్లో మరియు మున్సిపాలిటీ లలో ఈ సర్వేలో అర్హులైన ప్రతి ఓక్కరు నమోదు చేసుకునే విధంగా ప్రజలను చైతన్య పరచాలని ప్రజాప్రతినిధులకు తెలిపారు. అర్హులైన ఏ ఓక్కరు మిస్ కాకుండా అత్యంత పారదర్శకంగా సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

# మైనారిటీ డిక్లరేషన్ సంగతి ఏమైంది

**సిద్ధిపేట, సిరి న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒక్క సంవత్సరం గడుస్తున్న కాంగ్రెస్ పార్టీ మైనారిటీ లకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు కాలేదని బి ఆర్ ఎస్ నాయకులు అబ్దుల్ మొయిజ్ మండిపడ్డారు. బుధవారం సిద్దిపేట లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ మైనారిటీ లకు అర చేతిలో స్వర్గం చూపెట్టిందని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో లో 4000 వేల రూపాయల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పటివరకు ఎందుకు కేటాయించలేదన్నారు. గత బడ్జెట్ లో కొంత బడ్జెట్ కేటాయించి అది ఎంత వరకు మైనారిటీ లకు ఖర్చు చేస్తున్నారో తెలపాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా ఇప్పటి వరకు రేవంత్ రెడ్డి కి మినిస్టర్ పదవి ఇవ్వడానికి కాంగ్రెస్ మైనారిటీ నాయకుడే దొరకలేదా అని ప్రశ్నించారు.



## పెండింగ్ పనులు పూర్తి చేయండి

### జలమండలి సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు, డిసెంబర్ 11(సిరిన్యూస్)** జలమండలి ఆధ్వర్యంలో ఓఆర్ఆర్ ఫెజ్ 2 పరిధిలో చేపడుతున్న రిజర్వాయర్ల పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం పటాన్చెరు పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జల మండలి అధికారులతో ఎంఎల్ఏ జీఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మూడు మున్సిపాలిటీల పరిధిలో జలమండలి ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల ప్రగతిని ఎంఎల్ఏ కు వివరించారు. ప్రధానంగా బొల్లారం బీరంగూడ అమీన్పూర్ తెల్లాపూర్ పరిధిలో రిజర్వాయర్ల నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. రాబోయే 15 రోజుల్లో పంపింగ్ పనులు సైతం పూర్తి చేసి నీటిని విడుదల చేసేందుకు ప్రణాళికల సిద్ధం చేసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. మూడు మున్సిపాలిటీల పరిధిలో ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. కాలుష్య జలాలతో ఇబ్బంది పడుతున్న బొల్లారం మున్సిపల్ పరిధిలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. పైపులైన్ల లీకేజీ విషయంలో త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జలమండలి జీఎం సుబ్బారాయుడు, డీజీఎంలు చంద్రశేఖర్, శివకుమార్, ఏఈలు ప్రవీణ్, పూర్ణేశ్వరి, శ్రీనివాస్, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వీడియో కాల్ మాట్లాడుతూ మహిళ ఆత్మహత్య

**టేక్మాల్, డిసెంబర్ 11(సిరిన్యూస్ )** వీడియో కాల్ మాట్లాడుతూ ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించి టేక్మాల్ ఎస్.ఐ రాజేశ్ తెలిపిన వివరాలు ఇలావున్నాయి. టేక్మాల్ మండలం కోరంపల్లికి చెందిన ప్రభాకర్‌కు పాపన్నపేట మండలం గాంధారిపల్లి గ్రామానికి చెందిన లావణ్య(38)తో 20 ఏళ్ళ క్రితం వివాహం జరిగింది. కాగా లావణ్య మంగళ వారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడింది. అయితే తన సోదరి చివరిగా ఓ వ్యక్తితో ఫోన్లో మాట్లాడుతూ ఆత్మహత్యకు పాల్ప డినట్లు సోదరుడు కాశీనాథ్ గురు వారం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంలో పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయనున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లసర్వేను పూర్తి చేయాలి

- కలెక్టర్లకు మంత్రి పొంగులేటి, సీఎస్ శాంతికుమారి దిశానిర్దేశం
- గ్రూప్-2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష






**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 11(సిరిన్యూస్)**: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి మొబైల్ యాప్ ద్వారా నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి సర్వే ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశంతో కలిసి మంత్రి పొంగులేటి బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో ఇందిరమ్మ ఇళ్ల సర్వే, గ్రూప్-2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు, సామాజిక, ఆర్థిక స్థితిగతుల విశ్లేషణ కోసం చేపట్టిన ఇంటింటి సర్వే, హాస్టల్ విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీల పెంపు అంశాలపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వేను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా, పూర్తి పారదర్శకంగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని, దశల వారీగా అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేస్తుందని తెలిపారు. తొలివిడతగా ప్రస్తుతం రాష్ట్రంలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్న నేపథ్యంలో క్షేత్రస్థాయి సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో వివరాలు నమోదు చేసేలా చూడాలన్నారు. ఇప్పటికే అన్ని జిల్లాలలో సర్వే ప్రక్రియ కొనసాగుతున్నక్రమంలో స్థానికంగా ఎలాంటి పరిస్థితులు నెలకొని ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా, సర్వేకు వినియోగిస్తున్న మొబైల్ యాప్ లో ఇంకనూ ఏవైనా మార్పులు, చేర్పులు చేయాల్సిన అవసరం ఉందా? అని ఆయా జిల్లాల కలెక్టర్లను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ ఒక్క దరఖాస్తుదారుడు మినహాయించబడకుండా ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరగాలని, 500 మంది దరఖాస్తుదారులకు ఒకరు చొప్పున సర్వేయర్ ను, ఐదుగురు సర్వేయర్లకు ఒక సూపర్వైజర్ ను నియమించి మొబైల్ యాప్ వినియోగం, ప్రభుత్వ మార్గదర్శకాలపై పరిపూర్ణమైన అవగాహన కోసం జిల్లా, మండల స్థాయిలలో శిక్షణ ఇప్పించాలని అన్నారు. ఈ నెల 13,14 తేదీలలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఒక్కో సర్వేయర్ రోజుకు కనీసం 25 ఇళ్లను సందర్శించి సర్వే జరిపేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తూ, గడువులోపు పూర్తి చేయాలన్నారు. సర్వేకు వెళ్ళడానికి కనీసం ఒకరోజు ముందే దరఖాస్తుదారులకు సమాచారం అందించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ప్రజల సందేహాలను నివృత్తి చేస్తూ, వారికి అవసరమైన సమాచారం అందించేందుకు వీలుగా టోల్ ఫ్రీ నెంబర్ ను అందుబాటులో ఉంచాలని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వెంట వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా ఎక్కడికక్కడ ఇందిరమ్మ కమిటీలను సైతం సర్వే ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఎక్కడైనా కమిటీలు లేకపోతే తక్షణమే ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి అధ్యక్షతన ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమంపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించాలని, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిల్లలకు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమంతో పాటు ఈ విద్యా సంస్థలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని, ఈ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన ఆహారం అంది దిశగా కృషి చేయాలని అన్నారు. హాస్టల్స్ కు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని, ఇందులో అధికంగా నూక వస్తుందని ఫిర్యాదులు ఉన్నాయని, వీటిని పరిశీలించి కలెక్టర్లు నాణ్యమైన బియ్యం, విద్యా సంస్థలకు చేరేలా చూడాలని మంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, అదనపు ఎస్పీ సంజీవ్ రావు పాల్గొన్నారు.

# తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి

- దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా సీఎం వైఖరి
- తెలంగాణకు అడ్డుపడ్డది కాంగ్రెస్ పార్టీనే
- కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేదే కాదు
- పోరాటం చేస్తేనే సోనియా తెలంగాణ ఇచ్చింది
- అన్ని పథకాలు బంద్ పెట్టిన ఘనత మీది కాదా ?
- మాజీ మంత్రి హరీష్‌రావు



**సంగారెడ్డి, డిసెంబర్ 11(సిరి న్యూస్)**: తెలంగాణ ప్రజలను మాయ చేసి గద్దెనెక్కి గురుకులాల్లో విద్యార్థులను బలి తీసుకుంటున్న ఘనత సీఎం రేవంత్‌రెడ్డిదని, తెలంగాణ ద్రోహికి తెలంగాణ ఉద్యమకారులను కించపరిచే అర్హత ఎక్కడిదని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్‌రావు దుయ్యబట్టారు. బుధవారం ఆయన సంగారెడ్డిలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్టు, రైతు బంధు, దళిత, బీసీబంధు పథకాలను బంద్ చేసిన ఘనత రేవంతరెడ్డిదని విమర్శించారు. గురుకులాల్లో 49 మంది విద్యార్థులు చనిపోవడం నువ్వు తెచ్చిన మార్పా అని ప్రశ్నించారు. ఒక్కనాడు జై తెలంగాణ అనలేదు, అమరవీరులకు నివాళులు అర్పించింది లేదన్నారు. డిసెంబర్ 9 తెలంగాణ ప్రకటన కేసీఆర్ ఆమరణ దీక్ష ఫలితమన్నారు. ఎవరో దయ వల్ల తెలంగాణ వచ్చిందని అనడం ఉద్యమ కారులను, తెలంగాణ వారిని అవమానించడమేనన్నారు. తెలంగాణకు అడుగడుగునా అడ్డు పడ్డది కాంగ్రెస్ పార్టీ అని, అనాడు ఫజల్ అలీ కమిషన్ సిఫార్సులను తుంగలో తొక్కింది నెహ్రూ కాదాని ప్రశ్నించారు. 1969 ఉద్యమాన్ని ఇనుప కాళ్లతో తొక్కింది ఇందిరమ్మ రాజ్యమేన న్నారు. కాంగ్రెస్ పొట్టన బెట్టుకున్న అమరులకు నిదర్శనం అసెంబ్లీ ముందు అమరవీరుల స్తూపమ న్నారు. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టకుంటే, పోరాటం చేయకుంటే అసలు తెలంగాణ మాటే లేదన్నారు. నాడు సోనియా బలి దేవత అన్నడు.. నేడు దేవత అంటున్నాడని, వక్రీకరించినంత మాత్రాన తెలంగాణ చరిత్ర చెరిగిపోదన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎక్కడా పెట్టలేదని రేవంత్ మాట్లాడటం సిగ్గుచేటని సంగారెడ్డి కలెక్టరేట్ లోనే జూన్ 2, 2015 నాడు తాను, ఎమ్మెల్యే, కలెక్టర్ రాహుల్ బొజ్జా కలిసి విగ్రహం ఆవిష్కరించామని గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## చెక్‌పోస్టుల్లో నిఘా పెంచాలి

### సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్

**పెద్దశంకరంపేట, (సిరి న్యూస్)**: నియోజకవర్గ పరిధి లోని నాగల్ గిద్ద మండలం మోర్గి చెక్ పోస్ట్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ చెక్ పోస్ట్ ను ఈ రోజు సంగారెడ్డి జిల్లా ఎస్ పి, రూపేష్ కుమార్, పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీలైనంత త్వరగా పనులు పూర్తిచేయాలని అన్నారు. దీనికి సంబంధించిన సలహాలు సూచనలు చేయడంతో పాటు త్వరలో ఔట్ పోస్ట్ ప్రారంభోత్సవం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి, సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్.ఐ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.